*Rights without duties make anarchy*
*Duties without rights make slavery*
- Francis Bacon

July 2019 జూలై 2019

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## దేశ ఆర్థికప్రగతిలో ప్రభుత్వరంగ బ్యాంకుల కృషి వాటి కీలకపాత్రను ప్రజలు, ప్రభుత్వం గుర్తించాలి - కా॥వి.వి.యస్.ఆర్.శర్మ





**23-06-2019** న, NCBE AP స్టేట్ జనరల్ కౌన్సిల్ సమావేశమును బ్యాంకు కార్మిక లోకం ఉప్పొంగిన ఉప్పెనలా, టి.ఎస్.ఆర్.టి.సి. కళాభవన్ ప్రాంగణంలో ఒక పర్వదినంలా జరుపుకొంది. హక్కులకోసం పోరాడే కార్మికలోకం చేసిన యుద్ధ సన్నద్ధతలా, సైనిక విన్యాసంలా, అత్యంత సుందర స్వప్నంలా తీర్చిదిద్దిన ప్రాంగణంలో యుద్ధ భేరికోసం వేచియున్న యోధులను తలపిస్తున్న బ్యాంకు కార్మికుల



నినాదాలతో టి.ఎస్.ఆర్.టి.సి.కళాభవన్ ప్రాంగణం మారుమ్రోగింది. ఉత్సాహం ఉరకలు వేస్తోంటే సభ్యుల నినాదాలు మిన్నంటాయి. మేళతాళాల మధ్య సైనిక వందనాన్ని తలపించే వందన సత్కారాల మధ్య పూజల్లులతో మన నాయకత్వానికి స్వాగతం పలుకగా నింగికెగసిన తారాజువ్వల వెలుగులో పతాకావిష్కరణ అనంతరం స్వేచ్ఛా సూచకంగా నింగికి వదలిన బెలూన్లు కార్మిక లోకపు ఆశలను ఆశయాలను సరికొత్త ఎత్తులకు








చేర్చే చకోరాల్లా ఎగిరాయి. వేదిక ఒక్కసారిగా లలితకళాతోరణమై ఆహుతులను ముగ్ధులను చేసింది. నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయిస్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ జనరల్ కౌన్సిల్ మీటింగ్ అత్యంత వైభవంగా, ఘనంగా ప్రారంభమయింది. అమరావతి మరియు హైదరాబాద్ సర్కిళ్ళకి చెందిన దాదాపు 2000ల మంది బ్యాంకు ఉద్యోగులు ఈ మీటింగ్‌లో పాల్గొన్నారు. నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంజీవ్ కే బండ్లిష్ గారిచే ఆరంభించబడిన ఈ సమావేశంలో అమరావతి మరియు




హైదరాబాద్ సర్కిళ్ళ చీఫ్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఫెడరేషన్‌లోని అన్ని సర్కిళ్ళ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, మన ఫెడరేషన్ ఫార్మర్ జనరల్ సెక్రటరీ కా॥ యం.వి.మురళి, ఎన్‌సిబిఇ అధ్యక్షులు కా॥ఎస్.సి.బాలాజి, ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కా॥జి.సుబ్రమణ్యం, పెన్షనర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కా॥రమేష్‌బాబు విచ్చేశారు.

సమావేశ ఆహ్వాన సంఘ అధ్యక్షులు కామ్రేడ్ ఎం.జనార్ధనాచారి గారి ఆహ్వానంతో ముఖ్యనాయకులు, అతిథులు వేదికనలంకరించగా ఎన్.సి.బి.ఇ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్.రాధాకృష్ణన్ గారు సభాధ్యక్షత వహించారు.

మన ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ, ఎన్‌సిబిఇ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సంజీవ్ కే బండ్లిష్ మాట్లాడుతూ భారతీయ బ్యాంకింగ్ రంగ ట్రేడ్ యూనియన్ చరిత్రలో ఎన్‌సిబిఇ ప్రాముఖ్యతను, పాత్రను తెలుపుతూ ప్రసంగించారు. స్వార్థరాజకీయాలకు తావులేని స్వతంత్ర ట్రేడ్ యూనియన్ స్థాపనతో, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ మరియు ఫెడరేషన్ ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తూ పురోగతి సాధిస్తూనే అటు బ్యాంకుల అభ్యున్నతికి తోడ్పడుతున్నదని తెలిపారు. భవిష్యత్కాలంలో ప్రభుత్వాలు అనాలోచితంగా చేపడుతున్న బ్యాంకింగ్ సంస్కరణలవల్ల బ్యాంకింగ్



రంగం మొత్తం ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఎన్‌సిబిఇ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల రక్షణకై వాటిని ప్రైవేటీకరణ నుంచి కాపాడటానికి, నిరంతరం శ్రమిస్తుందని తెలుపుతూనే మనమంతా అప్రమత్తంగా ఉండాలని, భవిష్యత్తులో ఎన్‌సిబిఇ ఇచ్చే పిలుపు మేరకు సమ్మెలకైనా, ఆందోళనలకైనా సిద్ధంగా ఉండి చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు ఫెడరేషన్ సాధించిన విజయాలలో కా॥రాధాకృష్ణన్ పాత్రని ఎప్పటికీ మరువలేము. అలాగే కా॥రాధాకృష్ణన్ సేవలను ఫెడరేషన్‌కు పూర్తిగా అందేలా చేసిన ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మకు కృతజ్ఞతలు తెలిపారు.






తమ ప్రసంగాల్లో, శ్రీ మని పల్వేసన్, చీఫ్ జనరల్ మేనేజర్ అమరావతి సర్కిల్ మరియు శ్రీ ఓం ప్రకాష్ మిశ్రా, చీఫ్ జనరల్ మేనేజర్ హైదరాబాద్ సర్కిల్, ఎన్.సి.బి.ఇ ని శ్లాఘిస్తూ ఇటు కార్మిక సంక్షేమానికి పెద్ద పీటవేస్తూ ఎప్పటికప్పుడు వారికి కావలసినవన్నీ సాధిస్తూనే బ్యాంకుల అభివృద్ధికోసం సమగ్ర కృషి చేస్తోందని అన్నారు.

ఎన్.సి.బి.ఇ అధ్యక్షులు కామ్రేడ్ ఎస్‌సి బాలాజీ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా వేతనసవరణకి సంబంధించి జరుగుతున్న చర్చల సారాంశాన్ని తెలిపారు. ఇప్పుడు వేతన సవరణ మన ప్రధాన అంశమని, ఐబిఎ మొండి వైఖరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.




మన యూనియన్, ఎన్.సి.బి.ఇ. మరియు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం.వి.మురళిగారు ప్రసంగిస్తూ, నష్టాలు వచ్చాయని, చెల్లింపు సామర్థ్యం లేదని, నిరర్థక ఆస్తులు పెరిగాయని, కుంటి సాకులు చెప్పడం ఐబిఏకి అలవాటేనని, అడ్డంకులు చిక్కుముడులు వేతన సవరణకి ఎప్పుడు ఉండేవేనని చెబుతూనే వాటిని ఎదుర్కొని గౌరవప్రదమైన లాభదాయకమైన వేతనసవరణ త్వరలోనే మనం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేసారు. దానికోసం మనం నిరంతరం శ్రమిస్తూనే ఉండాలని యూనియన్ మరియు ఫెడరేషన్ ఇచ్చే పిలుపుమేరకు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని చెప్పారు.

కా॥యన్.రాధాకృష్ణన్ ఫెడరేషన్ వ్యవహారాలలో సహకరించిన తీరు ఎన్నటికీ మరువలేనని, ఏదైనా సమస్యపై ఆయన అంకితభావంతో పనిచేసే తీరు ఫెడరేషన్‌కు తద్వారా సభ్యులందరికీ ఎంతో ఉపయోగపడింది. కా॥రాధాకృష్ణన్ యూనియన్‌కు అందించిన, సేవలు ఎనలేనివని కొనియాడుతూ ఆయన భావి జీవితం ఆనందమయంగా ఉండాలని కా॥యం.వి.మురళి శుభాకాంక్షలు తెలిపారు.

ఆల్ ఇండియా బాంక్ ఆఫీసర్స్ కాన్ఫడరేషన్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి కామ్రేడ్ జి.సుబ్రమణ్యంగారు అటు జాతీయస్థాయిలోను ఇటు రాష్ట్ర స్థాయిలోను ఎ.ఐ.బి.ఒ.సి మరియు




ఎన్‌సిబిఇ ల మధ్య సమన్వయం, సహకారం పటిష్టంగా ఉన్నాయని తెలిపారు.

మన యూనియన్ జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు మరియు ఎన్.సి.బి.ఇ. ఏపి స్టేట్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ వి.వి.ఎస్.ఆర్.శర్మ ప్రసంగిస్తూ దేశంలోని పబ్లిక్ సెక్టార్ సంస్థలపై జరుగుతున్న అనైతిక దాడులను ఖండించారు. దేశ ఆర్థిక పురోగతికోసం పాటుపడటంలో ప్రభుత్వరంగ బ్యాంకులు ఎంత కృషి చేస్తున్నాయో ఎలాంటి కీలకపాత్ర పోషిస్తున్నాయన్నది ప్రజలు ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు నేడు ఆ సంస్థలే






ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావల్సిన పరిస్థితులు కల్పిస్తున్నారని, సమకాలీన విధానాలు అదే నిరూపిస్తున్నాయన్నారు. కార్మిక సంక్షేమం అనేది సస్యరక్షణలాగా నిరంతరాయంగా సాగుతుందని, కార్మిక సంక్షేమానికి చీడ-పీడల్లాంటి విషయాల్ని ఏరి వేస్తూ ముందుకు నడవాల్సిందేనని తెలిపారు. “అధికారీకరణ”, “ఈ రోజుకిది జరగాల్సిందే” అనే ధోరణి కార్మిక సంక్షేమానికి సరి కాదు. అది ట్రేడ్ యూనియన్లకు తీరని విఘాతమని, ధీటుగా అన్ని ట్రేడ్ యూనియన్లు దీనిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మునుముందు కాలంలో ఎన్‌సిబిఇ మరియు యుఎఫ్‌బియు పిలుపు మేరకు బ్యాంకింగ్ రంగానికి చెందిన మరియు




బ్యాంకింగ్ రంగ కార్మిక సమస్యలపై పోరాటాల బాట సాగాలని, నిరవధిక పోరాటాలకు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు.

కామ్రేడ్ ఎన్.రాధాకృష్ణన్ గారు చెరగని చిరునవ్వుతో, తిరుగులేని కార్యదక్షతతో, అత్యంత ఖచ్చితత్వంతో కూడిన సేవలను సకాలంలో వేగవంతంగా యూనియన్‌కు అందించారని ప్రశంసిస్తూ వారి భావిజీవితం సుఖమయంగా, ఆరోగ్యవంతంగా, సిరిసంపదలతో సంతోషమయంగా సాగాలని యూనియన్ మెంబర్ల తరఫున, నాయకుల తరఫున మరియు ఆయనతో సంబంధం ఉన్న అన్ని ఆర్గనైజేషన్ల తరఫున కామ్రేడ్ వివిఎస్ఆర్‌శర్మగారు ఆ సర్వేశ్వరున్ని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

మన యూనియన్ అధ్యక్షులు, ఎన్‌సిబిఇ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్.రాధాకృష్ణన్‌గారి పదవీ విరమణ సందర్భంగా వారు చేసిన ఎనలేని సేవకు కార్యదక్షతకు మధురస్మృతిగా వారికి ఈ సభ వేదికగా మనయూనియన్ నాయకత్వం, ఎన్‌సిబిఇ మరియు ఎ.ఐ.ఎస్.బి.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు కలిసి సన్మాన కార్యక్రమం జరిపారు. వారి జీవితాశయాల్ని, సంకల్పాన్ని జీవనశైలిని, ట్రేడ్ యూనియన్‌లో వారి దక్షతని ఒక లఘు చలనచిత్రంగా మలిచి ప్రదర్శించగా అది అందరినీ అలరించింది.

కామ్రేడ్ ఎన్.రాధాకృష్ణన్‌గారు సన్మాన కార్యక్రమానంతరం




స్పందిస్తూ తనకు తోటి మెంబర్లకు సేవ చేయగలిగే భాగ్యాన్ని కల్పించినందుకు తాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్‌కు సదా రుణపడి ఉంటానని తెలిపారు. తాను వివిధ స్థాయిలలో సేవచేయగలగడానికి కారణం ఆ స్ఫూర్తి యూనియన్ నుంచి, మార్గదర్శకం చేస్తున్నటువంటి నాయకత్వం నుంచి లభించటమే అని నిరాడంబరంగా తెలిపారు. ఎస్.బి.ఐ.ఎస్.యు.హెచ్.సి, ఎ.ఐ.ఎస్.బి.ఐ.ఎస్.ఎఫ్ మరియు ఎన్.సి.బి.ఇ నాయకులకు, తనకు వారందించిన తోడ్పాటుకు మరియు ఆదరాభిమానాలకు పదవీవిరమణ సందర్భంగా చేపట్టిన సన్మాన కార్యక్రమానికి ధన్యవాదాలు తెలిపారు.






ఈ సమావేశంలో జూన్ లోనే రిటైరవుతున్న అమరావతి సర్కిల్ CWC సెక్రటరీ, హెడ్‌క్వార్టర్స్ ఎ.జి.యస్ కా॥కె.పి.శ్రీనివాసరావును కూడా యూనియన్ తరపున ఘనంగా సత్కరించారు.

తరువాత డెలిగేట్ సెషన్‌లో ప్రధాన కార్యదర్శి రిపోర్ట్, స్టేట్మెంట్ ఆఫ్ అకౌంట్స్, రిసల్యూషన్స్‌ను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎన్.సి.బి.ఇ ఎపి స్టేట్ యూనిట్‌ను రెండుగా అంటే ఎన్.సి.బి.ఇ ఎపి స్టేట్ యూనిట్ మరియు ఎన్.సి.బి.ఇ తెలంగాణ స్టేట్ యూనిట్‌లుగా విభజించడానికి మరియు నూతన వర్కింగ్ కమిటీలను ఎంపిక చేయడానికి నిర్ణయం తీసుకొన్నారు. తదుపరి జరిగిన ప్రతినిధుల సమావేశంలో NCBE AP మరియు TELANGANA జనరల్ కౌన్సిల్స్‌కు



ప్రధాన కార్యదర్శిగా కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ, NCBE AP యూనిట్ అధ్యక్షులుగా ఓవర్సీస్ బ్యాంక్ యూనియన్ కా॥టి.సాయి సుయోధన్, తెలంగాణ యూనిట్ అధ్యక్షులుగా బ్యాంక్ ఆఫ్ బరోడా యూనియన్ కా॥ఆర్. సాయికృష్ణ మోహన్‌లతో పాటు మిగిలిన పదవులకు కూడా ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి.

ఆహ్వాన సంఘ కార్యదర్శి కా॥సంజయ్‌సింగ్ చౌహాన్ తమ వందన సమార్పణలో ఇంతటి అద్భుతమైన ఏర్పాట్లు చేయడానికి అహర్నిశలు శ్రమించిన రిసెప్షన్ కమిటీ, స్వచ్ఛంద కార్యకర్తలకు/సభ్యులకు మరియు ఛైర్మన్ రిసెప్షన్ కమిటీ కామ్రేడ్ ఎం.జనార్ధనాచారిగారికి ప్రత్యేక




ధన్యవాదాలు అభినందనలు తెలిపారు, ఈ సమావేశానికి విచ్చేసిన ఫెడరేషన్ నాయకులకు, అఫిలియేట్స్ మరియు మెంబర్లకు ఈ సభను అత్యంత జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి నూతన వర్కింగ్ కమిటీలకు శుభాకాంక్షలు తెలుపుతూ సభను జాతీయగీతాలాపనతో ముగించారు.

JULY QUIZ 2019

1. Satoshi Nakamoto associated with ?
2. Which city name comes below the brand Amrutanjan ?
3. Which Indian state produces 1/3 of India's wind power energy?
4. Who was the interim finance Minister of India before the partition took place in 1947 ?
5. Which Indian company named after getting inspired from first moon landing ?

*Compiled by :* **Com. V. Siva Rama Krishna**
Kovanur Branch

**(For Answers, please see next month issue)**

**ANSWERS FOR THE JUNE 2019 QUIZ**

1. Bhutan
2. Wipro
3. Secure Digital
4. Times Group
5. Jammu & Kashmir
6. Mutual Funds
7. Nilkamal
8. Bank of India
9. PESO
10. Salman Khan

# స్థానిక ప్రధాన కార్యాలయంలో కామ్రేడ్ రాధాకృష్ణన్ పదవీ విరమణ సమావేశం



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షులు మరియు నేషనల్ కన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ AP స్టేట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్. రాధాకృష్ణన్ గారి పదవీ విరమణ సమావేశం స్థానిక ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగింది.

28 జూన్ 2019 సాయంత్రం కా॥ కె.యస్.రవీంద్రనాథ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ హెడ్ క్వార్టర్స్ ఉపాధ్యక్షులు అధ్యక్షతన, మన ప్రియతమ నాయకులు, యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఫెడరేషన్ అధ్యక్షులు, NCBE సీనియర్ ఉపాధ్యక్షులు, రెండు తెలుగు రాష్ట్రాల UFBU కన్వీనర్ కామ్రేడ్




వి.వి.ఎస్.ఆర్.శర్మ గారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ సమావేశానికి హెడ్ క్వార్టర్స్ ఆఫీస్ బేరర్స్, హైదరాబాద్, సికింద్రాబాద్ మాడ్యూల్ ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కామ్రేడ్ రాధాకృష్ణన్ గారు మరియు వారి సతీమణి శ్రీమతి రజని గార్లను కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

సమావేశంలో మన ప్రధాన కార్యదర్శి కా॥వి.యస్.ఆర్.శర్మ కామ్రేడ్ రాధాకృష్ణన్ గారితో తమకున్న అనుబంధాన్ని, ఆయన యూనియన్‌కు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అవిశ్రాంతంగా ఆయన చేసిన కృషిని, ముందుకు నడిపించిన తీరును శ్లాఘించారు. మిగిలిన వక్తలంతా కా॥ తారకనాథ్, కా॥యం.వి.మురళి. కా॥ వి.వి.ఎస్.ఆర్.శర్మగార్లకు ఆయన అందించిన తోడ్పాటును, వేతన సవరణ ఒప్పందాలలో ఆయన చూపిన చొరవను, క్లిష్ట సమయాలలో కా॥ రాధాకృష్ణన్ నెరపిన దౌత్యాన్ని కొనియాడారు. కామ్రేడ్ రాధాకృష్ణన్‌ను నడిచే లైబ్రరీగా, హాస్య చతురతకు మారుపేరుగా గుర్తుంచుకోవడమే కాకుండా, ఎంతో నిరాడంబరంగా, చిన్నాపెద్దా తేడా లేకుండా ఆయన అందరితో మమేకమైన తీరును పలువురు గుర్తు చేశారు.

కా॥ రాధాకృష్ణన్ మాట్లాడుతూ తన పేరెంట్ సర్కిల్ చెన్నై అయినప్పటికీ హైదరాబాద్ సర్కిల్ తనను ఎంతగానో ఆదరించిందనీ, అసిస్టెంట్ ట్రెజరర్ మొదలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్




హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షుడయ్యే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. కేవలం తాను తన కర్తవ్యాన్ని మాత్రమే నిర్వహించానని తెలియచేశారు. తన జీవితంలో తల్లితండ్రులతో పాటు, సోదరులు, కుటుంబం తనకు అందించిన ప్రోత్సాహాన్ని తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యారు. బ్యాంక్ మరియు యూనియన్ తనకు రెండు కళ్లలాంటివని, తనను వెన్నంటి ప్రోత్సహించిన నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన కార్యాలయం కాంపౌండ్‌లోని అన్ని బ్రాంచీల లోకల్ సెక్రటరీలు, కమిటీ మెంబర్లు, మరియు కామ్రేడ్లు పాల్గొన్నారు.



# CCPC లో యూనియన్ డే




మన ప్రియతమ దివంగత నేత కా॥వై.తారకనాథ్ గారి వర్థంతి పురస్కరించుకొని యూనియన్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సికింద్రాబాద్ A.O.లోని CCPC యూనిట్ జూలై 24, 2019 న 'యూనియన్ డే' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మన యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ ముఖ్య అతిధిగా విచ్చేశారు.

మన యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥వి.వి.యస్.ఆర్.శర్మ సభనుద్దేశించి మాట్లాడుతూ యూనియన్‌డే జూన్ 20 గురించి సవివరంగా వివరించారు. యూనియన్ 50 సంవత్సరాల అద్భుత విజయం వెనుక



వెన్నంటి ఉండి తమ సహకారాన్ని అందించిన మిలిటెంట్ కామ్రేడ్సందరికి తమ అభినందనలు తెలియచేశారు. సభ్యులందరూ ఎల్లప్పటికి కలసికట్టుగా ఉండాలని ఆకాంక్షించారు. తనకు CCPC అంటే ఒక ప్రత్యేక అభిమానమని తెలుపుతూ సభ్యులందరికి ధన్యవాదాలు తెలియచేశారు.

A.G.M., CCPC కా॥వినయ్‌కుమార్‌గారు మాట్లాడుతూ CWC లో అవార్డ్ స్టాఫ్‌గా పని చేసేటప్పుడు యూనియన్‌తో, అప్పటి యూనియన్ నాయకులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా కిన్నెర వెల్ఫేర్ సొసైటీకి 6 సీలింగ్ ఫ్యాన్లను, శ్రీమతి నాగచంద్రిక దేవి నిర్వహిస్తున్న మెహదీపట్నంలోని వృద్ధాశ్రమానికి 6 సీలింగ్ ఫ్యాన్లను, విజయనగర్ కాలనీలో ఉన్న 'స్నేహఘర్' లోని బాలురకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అర్బన్ రెసిడెన్షియల్ బాలికల హాస్టల్‌కు గీజర్, విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు.

అనంతరం జనరల్ సెక్రటరీ కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్స్ D.G.S లు




కా॥శ్రీనివాసశర్మ, కా॥నరేంద్రకుమార్, కా॥చంద్రశేఖర్, హైదరాబాద్ మాడ్యూల్ D.G.S కా॥జనార్ధనాచారి, సికింద్రాబాద్ మాడ్యూల్ D.G.S కా॥సంజయ్‌సింగ్ చౌహాన్ A.G.S లు కా॥ప్రసాద్, కా॥మల్లికార్జునరెడ్డి, కా॥రఘోత్తమ్, అసిస్టెంట్ ట్రెజరర్ కా॥చెన్నారెడ్డి, రీజనల్ సెక్రటరీ కా॥రవి కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కా॥ఉషారాణి భాగస్వాములయ్యారు. CCPC లోకల్ సెక్రటరీ కా॥గోపాలకృష్ణ వందన సమర్పణతో నాటి కార్యక్రమం ముగిసింది.



# యూనియన్ డే











**కూకట్‌పల్లి :** రీజియన్‌లోని యూనిట్స్ సభ్యులందరూ యూనియన్‌డే సందర్భంగా 27.07.2019 న మన జనరల్ సెక్రటరీ కా॥వి.వి.యస్.ఆర్. శర్మగారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. మియాపూర్‌లోని ఎం.ఏ.నగర్ ప్రభుత్వ పాఠశాలలో, అంగన్‌వాడి కేంద్రాలలోని విద్యార్థులకు స్కూలు బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్సిళ్ళు, పలకలు, సీలింగ్ ఫ్యాన్లు–3 అందించారు. మన జనరల్ సెక్రటరి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి మంచి పనులకు డొనేషన్స్ ఇవ్వడమే కాకుండా, అవసరం ఉన్నవారికి మాత్రమే అందే విధంగా చూడడం కూడ మనబాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిజిఎస్ కా॥జనార్ధనాచారి, సికింద్రాబాద్ డి.జి.ఎస్.కా॥సంజయ్‌సింగ్ చౌహాన్, ఎ.జి.ఎస్‌లు కా॥భాస్కర్, కా॥రఘోత్తమ్, రీజనల్ సెక్రటరీ కా॥రాజశేఖరరావు, లోకల్ సెక్రటరీలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







నాచారం, ఉప్పరగూడ, మౌలాలి, సికింద్రాబాద్ : కేశవ సేవాసమితి అనాథాశ్రమంలో గీజర్లు–3, 2 బియ్యం బస్తాలు, 15 లీటర్ల నూనె వితరణ చేశారు. దిల్‌సుఖ్‌నగర్ రీజియన్‌లోని బ్రాంచీల సభ్యులందరు కలసి లాలన ఫౌండేషన్, స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ మరియు మదర్‌లాప్ ఫౌండేషన్‌లోని బాలురకు, బాలికలకు బంకర్ బెడ్స్, పరుపులు నిత్యావసర సరుకులు, ఘూస్ మరియు స్కూల్ బ్యాగులను మన జనరల్ సెక్రటరీ కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారి చేతుల మీదుగా అందించారు.